క్లుప్తంగా

చలివాగు పంపులు ఆఫ్ చేయాలని నేడు ధర్నా

శాయంపేట : మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టు పంపుహౌస్ పంపులు ఆఫ్ చేయాలని పంపుహౌస్ ముందు నేడు (మంగళవారం) మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ధర్నా చేయనున్నట్లు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మండంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సెల్‌ఫోన్ అప్పగింత



ఆత్మకూరు : హనుమకొండకు చెందిన దశరథ్ కుమార్ స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుర్గంపేటలో ఓ షాపు వద్ద ఐఫోన్ పోగొట్టుకోగా స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. వెంటనే సీఐ సంతోష్ ఐటీకోర్ సల్మాన్ దృష్టికి తీసుకెళ్లి ఫోన్‌ను లోకేషన్ ద్వారా గుర్తించి రూ.లక్ష విలువ చేసే ఐఫోన్‌ను బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా దశరథ్‌కుమార్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామంలో మహదేవ సాంబశివాలయ ప్రాంగణంలో దేవాలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వంగాల నారాయణ రెడ్డి, అధ్యక్షుడిగా రామిని శ్రీనివాస్‌తో పాటు 28 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు.

ఆర్థికసాయం



శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కావటి రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ముదిరాజ్ కులస్తులు మృతుడి కుటుంబ సభ్యులను గెల్లే పెద్దమనిషి బోయిని కుమారస్వామి ఆధ్వర్యంలో పరామర్శించి రూ. 8వేల ఆర్థికసయం అందజేశారు. అందజేసిన వారిలో సారంగపాణి, ప్రసాద్, సాంబయ్య, సదయ్య, వెంకటేష్, కిషోర్, సతీష్, కిరణ్, రాజ్‌కుమార్, రఘు, తిరుపతి, రాజు తదితరులు ఉన్నారు.

ఎంపీడీఓగా విమల



నడికూడ : ఇన్‌చార్జ్ ఎంపీడీఓ, ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి కమలాపూర్‌కు బదిలీ కావడంతో నడికూడ అడిషనల్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా గజ్జెల విమలను నియామిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాలను జారీ చేశారు.ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది విమలకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

మరణిస్తూ.. మరో ఇద్దరికి చూపునిస్తూ..

హసన్‌పర్తి: ఓ వృద్ధుడు తాను చనిపోతూ మరో ఇద్దరికి చూపును ప్రసాదించాడు. హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన మీసరకొండ నర్సయ్య (85) ఆదివారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల అనుమతి మేరకు నర్సయ్య నేత్రాలను తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది సేకరించారు. అనంతరం నర్సయ్య కుటుంబ సభ్యులకు సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జనార్దన్, అసోసియేషన్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పరికిపండ్ల వేణు, మల్లారెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

హసన్‌పర్తి: ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి జాతర పనులను పోలీస్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ సోమవారం పర్యవేక్షించారు. హోలీ పండుగ నుంచి ఐదు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల తాకిడి ఎలా ఉంటుందో అడిగి తెలుసుకున్నారు. అందుకనుగుణంగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని నిర్వాహకులకు వివరించారు. ఆరుగురు ఎస్సైలు, ఎనిమిది మంది ఏఎస్సైలతో పాటు మహిళా కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఈఓ వెంకట్రావు, ఎస్సైలు రవీందర్, శ్రీకాంత్, మాధవ్, దేవస్థాన ధర్మకర్త వెంకటస్వామి, ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కిరణ్ పాల్గొన్నారు.

ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా?

- రోడ్లపైనే విద్యుత్ స్తంభాలు, చేతిపంపు
- తొలగించడంలో జాప్యం
- ప్రమాదాల బారిన వాహనచోదకులు





సీసీ రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం, చేతిపంపు

ఆత్మకూరు : మండల కేంద్రంలో సీసీ రోడ్ల ప్రమాదకరంగా ఉన్నప్పటికీ ఈ విషయం ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారులకు తెలిసినప్పటికీ వారికి చీమ కుట్టినట్లు కూడా లేదని స్థానిక ప్రజలు, వాహనచోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం పోచమ్మసెంటర్ నుంచి పాత బస్టాండ్ 163 జాతీయరహదారి వరకు వేసిన సీసీ రోడ్డుపై విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. గొల్లవాడ ప్రాథమిక పాఠశాల వద్ద, శంకరయ్య గడ్డ వద్ద ఈ స్తంభాలు ప్రమాదకరంగా రోడ్డుపైనే ఉన్నాయి. విద్యుత్ స్తంభాలు మార్చకుండానే నిధులు వాపస్ పోతాయనే ఆతృతలో కాంట్రాక్టర్లు స్తంభాలు ఉండగానే రోడ్డు వేశారు. రోడ్డు వేసి ఏళ్లు గడుస్తున్నా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను మాత్రం మార్చడంలో నిర్లక్ష్యధోరణిని ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ విషయంపై 'సాక్షి' గతంలో కూడా పలుమార్లు కథనాలను ప్రచురించింది. గ్రామపంచాయతీ నుంచి డబ్బులు చెల్లిస్తేనే విద్యుత్ అధి కారులు స్తంభాలను మారుస్తామని చెబుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు మాత్రం డబ్బులు కట్టలేమని తాత్సారం చేస్తున్నారు. వీరి గొడవ ప్రమాదాలకు కారణమవుతోంది. అన్ని తెలిసినా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు చోద్యం చూస్తున్నారు. ఈ విషయం పై దృష్టి సారించి స్తంభాలను తొలగించాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు. ఇప్పటికే రాత్రివేళల్లో ప్రమాదాలు చోటు చేసుకొని పలువురు గాయాల పాలయ్యారు. పోచమ్మసెంటర్ నుంచి కొత్త బస్టాండ్‌కు వెళ్లే సీసీ రోడ్డు మార్గంలో రోడ్డుపై నే చేతిపంపు ఉంది. దీనికి ప్రత్యామ్నాయం ఏ ర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గట్లకానిపర్తిలో రోడ్డు పనులకు శంకస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి, మాందారిపేట, కొత్తగట్టు సింగారం, పెద్దకోడెపాక, జోగంపల్లి, మైలారం, శాయంపేట, పత్తిపాక, నేరేడుపల్లి, కాట్రపల్లి, వసంతాపూర్, గంగిరేణిగూడెం, నిజాంపల్లి, కొప్పుల గ్రామాల్లో సీసీ రోడ్లను, బీటీ రోడ్డు పనులను, గట్లకానిపర్తిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో శాయంపేటలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఎన్నిక చెల్లదు



సమావేశంలో మాట్లాడుతున్న సాంబయ్య

శాయంపేట : స్థానిక చేనేత సహకార సంఘంలో ఆదివారం జరిగిన మండల పద్మశాలీ సంఘం ఎన్నిక చెల్లదని ఆ సంఘం మండల అధ్యక్షుని బరిలో ఉన్న వంగరి సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలో పద్మశాలీ శాయంపేట గ్రామ అధ్యక్షుడు బాసాని ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి సాంబయ్య పాల్గొని మాట్లాడారు. పద్మశాలీ మండల కమిటీ ఎన్నిక ఏకపక్షంగా ఎన్నుకున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరగాలని కోరిన అప్రజాస్వామ్యంగా మొండి పట్టుదలతో పద్మశాలీ జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు యాదగిరి సామల మధుసూదన్‌తో కుమ్మక్కయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో పూర్తిగా పద్మశాలీలందరికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు 100 సంవత్సరాల వరకు నామమాత్రపు రుసుముతో చేర్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన తర్వాత ఎన్నికల ప్రక్రియకు పోవాలని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు బూర లక్ష్మీనారాయణ, వడ్డెపల్లి శ్రీనివాస్, తుమ్మ ప్రభాకర్, మామిడి మారుతి, మంత్రి రాజు, రమేష్, వెంకటరమణ, ప్రభాకర్, చిందం రవి, ఆనందం చంద్రప్రకాష్, శ్రీధర్, రాజు, కవిరాజు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

'మహిళాశక్తి' ద్వారా శాయంపేటకు బస్సు



బస్సు కేటాయించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న అధ్యక్షురాలు శిరీష, లావణ్య

శాయంపేట : మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా శాయంపేట సురేఖ మండల సమాఖ్యకు ఆర్టీసీ బస్సును మంజూరు చేసినట్లు ఏపీఎం శ్రీధర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈ నెల 8న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి బస్సును ప్రారంభించి పరకాల ఆర్టీసీ డిపోకు కేటాయించారన్నారు. ప్రతి నెలా అద్దె రూపంలో రూ. 77, 200 సు రేఖ మండల సమాఖ్యకు చెల్లిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మండల సమాఖ్యకు రూ.30లక్షలు అందజేయగా మిగితా ఖర్చులు సమాఖ్య భరించాల్సి ఉంటుందని తెలిపారు. మండలానికి అరుదైన అవకాశం కల్పిందని మండల సమాఖ్య అధ్యక్షురాలు కర్రు శిరీష, కార్యదర్శి అబేద, కోశాధికారి లావణ్య, ఏపీఎం శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఆలయంలో చోరీ

ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం చోరీ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఆంజనేయ స్వామి గుడికి వెళ్లి హుండీ పగులగొట్టి నగదు తీసుకెళ్తున్న క్రమంలో భక్తులు గుర్తించి దేహశుద్ధి చేశారు. ఇద్దరు వ్యక్తులు చోరీకి పాల్పడగా ఒకరు పరారయ్యారు. మరో యువకుడిని, బైక్‌ను స్థానిక పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి



దామెర : ట్రాన్స్‌ఫార్మర్ల ఫెల్యూర్లు కాకుండా మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని డివిజనల్ ఇంజనీర్ సామ్య నాయక్ రైతులకు సూచించారు. రైతులకు మెరుగైన, ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా సోమవారం విద్యుత్ అధికారులు వ్యవసాయ క్షేత్రాల్లో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 62 వంగిన స్తంభాలు, 220 స్పాన్స్ లూజ్ లైన్లు, 300 మధ్య స్తంభాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులకు ఎటువంటి విద్యుత్ ఇబ్బందుల వచ్చినా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ ఏడీఈ దేవేందర్, ఏఈ గుర్రం రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

వేలేరు : మండలంలోని పీచర గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో రూ.50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీచర గాంధీ విగ్రహం నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.50 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. గ్రామానికి రూ.50లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జల్తారి సంపత్, గ్రామశాఖ అధ్యక్షుడు మంతపురి రాజు, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ గట్టయ్య, నాయకులు సమ్మయ్య, మహేందర్, రాజయ్య, ఆరీఫ్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



పరకాల : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



దామెర : మాట్లాడుతున్న రాజేందర్

పరకాల: నేటి తరం యువత సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ విద్యాసంస్థలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్, సభ్యులు హేమంత్, సాయికిరణ్, పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని సోమవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని ప్రజా గ్రంథాలయం ఎదుట ప్రజా సంఘాల నాయకులు జరుపుకున్నారు. సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని ఓగ్లాపూర్ గ్రామంలో సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని డీబీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల పని వద్ద వారి సమస్యలను అడిగి తెలుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని నిమ్నజాతి వర్గాలకు విద్యనందించాలనే లక్ష్యంతో తన భర్త మహాత్మజ్యోతి రావు పూలే అడుగు జాడల్లో నడుస్తూ ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ పేద వర్గాలకు విద్యనందించిన గొప్ప త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కూలీలకు ఆర్థిక సంవత్సరంలో 200 రోజుల పనిని కల్పించాలని రూ.600 కూలీని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కర్ణాకర్, కీర్తన, చంద్రయ్య, రవి, గోపాల్, కిరణ్, సులోచన, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే లక్ష్యం

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్



పరకాల : సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



దామెర: సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

పరకాల: పరకాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పరకాల బస్టాండ్ కూడలిలో సోమవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా కులమతాలకతీతంగా నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్, మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మాజీ ఎంపీపీ ఒంటేరు రాంమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

దామెర : మండలంలోని ఊరుగొండ గ్రామంలో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు చేసి కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలేపాక భిక్షపతి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాల్లో అన్యాయం

- ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు దయాకర్



దర్మసాగర్: మాట్లాడుతున్న బొడ్డు దయాకర్ మాదిగ

ధర్మసాగర్ : ఉద్యోగ నియామకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తుందని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష సోమవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించకుండానే మాలల ఒత్తిడికి తలొగ్గి ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయడం జరుగుతుందని ఆరోపించారు. వర్గీకరణ ద్వారా మాత్రమే ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయాలని లేని ఎడల రాబోవు రోజుల్లో ఎస్సీ నిరుద్యోగుల ఆగ్రహానికి మీ రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఈ నెల 16న స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగే కాంగ్రెస్ సభకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గంగారపు శ్రీనివాస్, బొడ్డు శాంతిసాగర్, సోంపెల్లి అన్వేష్, బొడ్డు ప్రభుదాస్, చిలుక విజయరావు, మాచర్ల రవీందర్, పుట్ట ప్రశాంత్, సది, రమణాకర్, ఎండి శంషద్దీన్, పాల్గొన్నారు.

ముల్కనూర్‌లో నిరసన దీక్ష

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని అంబేడ్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కడారి ప్రభాస్ ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్‌-1, 2, 3లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మాట్ల వెంకటస్వామి, రేణికుంట్ల భిక్షపతి, వేల్పుల పాపక్క, చిరంజీవి, లింగయ్య, స్వామి పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం రిలే నిరాహారదీక్ష

పరకాల: అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ అన్నారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పరకాల పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పెండల సురేష్, మండల అధ్యక్షుడు ప్రవీణ్, చిరంజీవి, నరేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రఘు రాజేష్, రాజు, అర్షం బలరామ్ పాల్గొన్నారు.



ఎల్కతుర్తి: ముల్కనూరులో నిరసన దీక్ష చేపట్టిన నాయకులు



పరకాల : రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



ఆత్మకూరులో..

అన్ని దానాల్లో రక్తదానం గొప్పది

కేయూ క్యాంపస్: రక్తదానం.. ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్లవుతుందని, అన్ని దానాల్లో రక్తదానం గొప్పదని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయూలోని కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవాపథకం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రమణ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితారెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ దాసరి శైలజ, మామిడాల సౌజన్య, అధ్యాపకులు డాక్టర్ సీహెచ్.రాధిక, డాక్టర్ సుమలత, డాక్టర్ మహేందర్, డాక్టర్ ఆసిం ఇక్బాల్. ఏఆర్ బీ.నేతాజీ, డాక్టర్ డాక్టర్ సంగాల ఇఫ్రీమ్‌రాజు పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

ఆత్మకూరు : ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని శ్రీరామ చంద్ర మిషన్ హార్ట్‌నెస్ సెంటర్ కో ఆర్డినేటర్ శారద అన్నారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెట్ సెంటర్ ఆధ్వర్యంలో ధ్యానోత్సవం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధ్యానానికి సంబంధించిన ప్రక్రియలను వివరించారు. మంగళ, బుధవారాలు కూడా ధ్యానం అభ్యసన కొనసాగుతుందని, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో శ్రీరామచంద్ర మిషన్ మేనేజర్ వెంకటస్వామి, శిక్షకురాలు మాధవి లత, ధ్యాన శిబిరం కన్వీనర్ సత్యనారాయణ, శ్రీలత పద్మావతి వెంకటస్వామి ఉప్పలయ్య లక్ష్మణాచారి, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875
9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాకేష్ వర్మ (S.R) : 9885438059 (హన్మకొండ)
వి. రాజ్‌కుమార్ యాదవ్ (S.R) : 9966290903 (హన్మకొండ)
ఎం. మధు (S.R) : 8639566261 (పరకాల)
ఎస్. నవీన్ (S.R) : 8919855163 (ఎల్కతుర్తి)